ముసలాడి ముఖం వికసించింది టాప్ క్లాస్ సెజ్ దగ్గర్లోనే ఉందంట! అక్కడికి దారెలాగో మహాకష్టపడి బోధపరిచాడు.

దారిలో జనం తొక్కిడిలోపడి తోసుకుంటూ ఆ ముసలాడు చూపించిన వైపుకి వెళ్ళాం. చెరిటీలోని ఒక గల్లీలోకి తిరిగాం. చెప్పిన జాగా దొరికింది. దుకాణం పేరూ సరిపోయింది. అది జోళ్ళ దుకాణం కాదు. చైనీస్ భోజనాల హోటల్. మేం చైనీస్ స్టైయిల్ ఇంగ్లీషులో అడిగాం, "చైనీస్ సేజ్ ఎక్కడ?" అని.

పెద్ద కథ

# శంకే సుఖం

— శంకర్

సమాధానం వచ్చింది "రెండ్రూపాయలు ప్లేట్."

"మేం వారిని మీట్ చెయ్యాలి" అన్నాడు వరద.

"యస్ యస్. వెరీగుడ్ మీట్."

ఓహో! అయితే రెండు రూపాయలు దక్షిణ ఇచ్చుకోవాలి కాబోలు ఆయన్ని కలుసుకోవాలంటే అనుకున్నాం. కాస్సేపట్లోనే పొరపాటు తెలిసొచ్చింది. మేం అడిగింది చైనీస్ సేజ్‌కోసం వాళ్ళు పాసేజ్ అనుకున్నారు. అందుకని చైనీస్ హోటల్‌కి దారి చూపించాడా ముసలాడు

ఆ దెబ్బతో నాకు విరక్తి పుట్టుకొచ్చేసింది అంతే ఇంక వరదాచరణ్‌తో మాట్లాడ్డం మానేశాను. అతడు మాత్రం పట్టు వదల్లేదు. ఈ చైనా టౌన్‌లోనే ఎవరో ఒకరు ఆ వాక్యం పూరించగలరని అతని నమ్మకం.

ఇన్నాళ్ళూ వరద తన బట్టలు తనే ఉతుక్కునేవాడు. ఇప్పుడు మంచి ఖరీదైన చైనీస్ డ్రైవాషింగ్ షాపులో తన బట్టలివ్వడం మొదలెట్టాడు. ఆ షాపులో ఒక ముసలామె. ఒక అమ్మాయీ ఉన్నారు. ఇతగాడు కేవలం బట్టలు ఉతికించుకోడానికే వస్తున్నాడా, లేక మరే దృష్టైనా ఉందా అని ముసలామె అనుమానించింది. అమ్మాయికూడా కొంచెం చలాకీ తగ్గించి గంభీరంగా వుంటూ వచ్చింది. వాళ్ళు అతనితో మాట్లాడరు. ఏదన్నా అతను అడిగితే- ముసల్ది బంగారపు పన్ను బైటిక్కనపడేలా నవ్వుతుంది. సమాధానం మాత్రం చెప్పదు.

విసిగిపోయి అతని కర్మానికి అతన్ని వొదిలేశాను. నా కెందుకీగోల? అతడేమో నెలజీతంలో సగం ఈ చైనీస్ డ్రైవాషింగ్ షాపులోనూ. మిగతాది చైనీస్ షాపుల్లోనూ తగలేసుకుంటున్నాడు. అందరి యెదటా నవ్వుల పాలవుతున్నాడు. ఆ బాధ భరించలేక అతను మా ఎస్ప్లనేడ్ ఆఫీసు వొదిలేసి. ఎంటాలీ రోడ్‌లో ఆఫీసుకి బదిలీ చేయించుకున్నాడు. వెళ్ళేముందు ఆఫీసులో అందరితోటీ మాటాడ్డం మానేశాడు నాతోకూడా.

నేనుకూడా ఒక మంచి అవకాశం

---

**అనుమానించడంలో కూడా ఓ సుఖం వుంది. అది ఎంతవరకు? అదృష్టం తిరగబడనంతవరకూ—**

---

చూసుకుని గవర్నమెంటు ఉద్యోగం వొదిలేసి వేరే ఉద్యోగం చూసుకున్నాను. దీని మూలాన నేను కొన్నాళ్ళు కలకత్తానించి వెళ్ళిపోవలసివచ్చింది.

కలకత్తానించి వెళ్ళిపోడానికి ఓ వారం రోజుల ముందు ఒక రోజు బస్‌స్టాండ్‌లో మిసెస్ చపలారాయ్ కనపడింది. మా మేనమామ కూతురికి స్నేహితురాలు. అంచేత నాతో చనువుగా మాట్లాడుతుంది. చపలాదీ (అక్క వరసలో పిలిచే వాళ్ళ పేరుకి చివర 'దీ' అని తగిలిస్తారు) ఎప్పుడూ పెళ్ళి కొడుకుల కోసం అన్వేషిస్తూ వుంటుంది. "బాబూ! నువ్వు పది జాగాలూ తిరుగుతావ్. ఒకటి రెండు ఎడ్రెస్‌లు యియ్యవోయ్. మా ఆడబడుచుల్ని వొదుల్చుకోవాలి" అంది. ఆవిడకి ఆడబడుచులు ఎంతమందున్నారో భగవంతుడికే తెలియాలి. పదేళ్ళనించి పెళ్ళికొడుకుల్ని వేటాడుతోంది. పట్టుకోడం ముడెట్టెయ్యడం. ఆవిడ పోరు పడలేక వరదాచరణ్ ఎడ్రస్ యిచ్చాను. "మంచి సంబంధం కుర్రాడు మంచివాడే. కాని చాలా గడ్డు కేసు" అని చెప్పాను.

"గడ్డూలేదు గిడ్డూలేదు" అంటూ హూంకరించింది చపలాదీ. "అబ్బో! గొప్ప గొప్ప అడివి దున్నల్నే ఉచ్చులో కట్టి పడేశాను. అదంతా నీ కెందుకు? ఎడ్రస్ రాసియ్యి నే చెప్తాను."

వరదాచరణ్ గురించిన సంగతంతా క్లుప్తంగా వివరించాను అతడి వైరాగ్యానికి గల కారణంకూడా చెప్పాను.

"ఏదీ. మళ్ళీ చెప్పు. ఆ చీనా ఋషిగారి అసంపూర్తి వాక్యం. నే చూస్తాను దాని సంగతి" అంది.

నే చెప్పాను "కేవలం ఒక వారం రోజుల సుఖం కోరుకుంటే. సుందరి అయిన ఒక అమ్మాయిని వివాహం చేసుకో, ఒక మాసంకాలం సుఖం కావాలంటే, ఒక పందిని వేటాడు. అలాకాక యావజ్జీవం సుఖం కోరుకుంటావా.... ఇదీ ఇక్కడ తెగిపోయింది వాక్యం."

"హుఁ. అలాగేం?" అంటూ మళ్ళీ హూంకరించింది చపలాదీ.

ఉన్నట్టుండి ఒక రోజున మా యింటికొచ్చింది చపలాదీ. చేతులాడించుకుంటూ బిగ్గరగా అంది "అతగాడు నీకు మంచి స్నేహితుడేటగా! బేబీ సంగతి ఓసారి అతనితో చెప్పరాదూ?" అంది. బేబీ



అంటే ఆవిడ ఆడబడుచుల్లో ఒకామె అని బోధపడింది. నేను అప్పుడే ప్రయాణానికి హోల్డాల్ కట్టుకుంటున్నాను. "లాభంలేదు వరదాచరణ్ విషయంలో నేనే నా దో చేతులు దులిపేసుకున్నాను." అని స్పష్టంగా చెప్పాను.

*   *   *

తరవాత కొంత కాలానికి కలకత్తా తిరిగి వచ్చాను. చపలాదీ చేసిన ఘనకార్యం ఇక్కడికొచ్చాక తెలిసింది.

ఒకరోజున హఠాత్తుగా శియాల్దా స్టేషన్ దగ్గర కనబడ్డాడు వరదాచరణ్. చాలరోజులకి కనపడ్డానని చాలా సంతోషపడిపోయాడు. "నేను పెళ్ళికి రమ్మని ఉత్తరం రాస్తే జవాబైనా రాయలేదేం?" అన్నాడు.

"ఏమిటి? పెళ్ళయిందా? నాకేం ఉత్తరం రాలేదే!" అతనూ ఆశ్చర్యపోయాడు. "అదేమిటి? ఉత్తరం మీ అక్కయ్యగారి చేతికి స్వయంగా ఇచ్చి పంపించాను. తనే ఎడ్రస్‌రాసి పోస్టులో పడేస్తానంది. మరి నీ ఎడ్రెస్ నా దగ్గర లేకపోయింది." అన్నాడు. అక్కగారంటే చపలాదీ అని కాబోలు అతడి ఉద్దేశం. ఆవిడ నాకేం అక్క కాదని చెపుదాం అనుకునే, పోనీలే అని మానేశాను.

"నిజంగా మీ అక్కగారికి నేనెంతైనా ఋణపడి ఉన్నాను." అన్నాడు వరద. "నా కొటేషన్ పూరించడం ఆవిడవల్లనే అయింది. టాంగ్‌రాలో ఒక చైనీస్ రెస్టరాంట్‌లో ఒక చైనా సాధువు- ఎవరికీ తెలీకండా గుట్టుగా వుంటున్నాట్ట. తను స్వయంగా అతని దగ్గరకి తీసుకు వెడతానంది. కాని ఆఖరి క్షణంలో పాపం ఆవిడకి నలతగావుండి, తన ఆడబడుచు బేబీని పంపింది నాకు తోడుగా."

"తరవాత?"

"ఆ చీనా సాధువు హాంకాంగ్‌నించి వొచ్చాట్ట. ఆయనే నా వాక్యం పూరించి చెప్పాడు. ఆ హోటలున్న జాగా నాకు కొత్త. పార్క్ సర్కస్‌నించి చాల దూరం పోయిపోయి అనేక మలుపులు దాటి చివరికి ఆ రెస్టరాంట్ చేరుకున్నాం. మేం వెళ్ళేసరికి ఆయన రెండు పుల్లలు వేళ్ళమధ్య పట్టుకుని చైనీస్ మిక్స్‌డ్ సూప్ భోంచేస్తున్నారు. నాకూ ప్రసాదం పెట్టారు. అబ్బ ఎంత రుచిగా ఉందనుకున్నావ్! ఏం చెప్పమంటావు? అటువంటిది జన్మలో ఎన్నడూ చూడలేదనుకో" అన్నాడు.

వరదాచరణ్ చెప్పిందంతా శ్రద్ధగా విన్నాడు ఋషిగారు. "మామూలు ఒక మంత్ర వాక్యంకోసం నువ్వు ఇంత తిప్పలు పడ్డావంటే జాలేస్తోంది. అయిదు వేల సంవత్సరాల పూర్వమే మా ఋషులు కనిపెట్టేశారు. వివాహంలో సుఖం వారం కన్న ఎక్కువ వుండదని." తరవాత మళ్ళీ సూప్ కొంచెం తిని తన భాషలో ఏదో చెప్పాడు. దాని అర్థం ఏమిటంటే—"కిస్సింగ్ డజ్ నాట్ లాస్ట్, బట్ కుకింగ్ డజ్. యావజ్జీవం సుఖంగా ఉండాలీ అంటే వంట నేర్చుకోవాలి. మా ఋషులు ఏం చెప్పారంటే, ఒక వారం సుఖం కావాలంటే సుందరి అయిన అమ్మాయిని పెళ్ళి చేసుకో. యావజ్జీవితం సుఖించాలనుకుంటావా: వంట చక్కగా నేర్చిన అమ్మాయిని పెళ్ళి చేసుకుని తెచ్చుకో అని."

ఆ తరవాత జరిగినది చెప్పాడు. "టాంగ్‌రానించి తిరిగొచ్చిన తరవాత మిసెస్ చపలారాయ్ మరి నన్నొదిలిపెట్టలేదు నన్ను పట్టుకుని బేబీ వాళ్ళింటికి తీసుకెళ్ళింది. బేబీ స్వయంగా వచ్చి నన్ను మర్యాదచేసింది. అబ్బ ఎంత అద్భుతంగా వంట చేసిందనుకున్నావ్! చైనీస్ వంటలు చెయ్యడంలో చెయ్యి తిరిగిన మనిషి బేబీ అని చెప్పింది మిసెస్ చపలారాయ్. ఇహ మరి ఆపైన ఆవిడ మాట కాదనలేకపోయాను."

"మరి జన్మకి సరిపడా సుఖం దొరికిందా?" అని అడగాలనుకున్నాను. కాని అడక్కముందే గబగబా నడక సాగించాడు వరదాచరణ్. "శనివారం

మధ్యాహ్నం మా యింటికి రా, కథంతా వింద్దువుగాని" అన్నాడు.

వరదాచరణ్ ముఖభంగి, ఆ చూపులూ ఎందుకో అనుమానం రేకెత్తించాయి నా మనసులో. నిత్యం సుఖం అనుభవిస్తున్న వాడయితే, రసగుల్లాలా గుండ్రంగా తయారయి నిగనిగలాడుతూ ఉండాలి. ఈ చపలారాయ్ వ్యవహారంకూడా నచ్చలేదు నేను మా మేనమామ కూతురుగారింట్లో ఉగాను.

అకస్మాతుగా చపలారాయ్ కనపడింది. ఇంటికివెళ్ళే దారిలో. బేబీకి పెళ్ళి నా మూలంగా అయిందని పోనీ కృతజ్ఞతలేనా చెప్పలేదు నాకు. "ఉళ్ళి తగులుకుంది ఢిల్లీలో ఉంటున్నావు ఓ రెండు ఎడ్రెస్‌లు ఇయ్యవోయ్ బాబూ పెళ్ళికొడుకులివీ. మా ఆడబడుచుల్ని వొదుల్చుకోడం మహా కష్టంగా ఉందీ" అంది.

నేను వరదాచరణ్ సంగతి ఎత్తాను. "ఏదీ? చైనీస్ కేసేనా? అబ్బబ్బ ఏం తిప్పలు పెట్టాడండీ అబ్బాయి! బేబీకి గట్టిగా చెప్పాను, అబ్బాయిని మాంఛి కాయిదాలో పెట్టమని." పెళ్ళికి రమ్మని రాసిన ఉత్తరం సంగతే ఎత్తలేదు పెద్ద మనిషి!

మా మేనత్తకూతుర్ని అడిగాను ఆ రోజే. అబ్బే! చపలారాయ్ సరైన మనిషికాదని, "బేబీ వాళ్ళ ఆడబడుచూ కాదు, దాని బొందాకాయి, బేబీ వాళ్ళూ ఈ పేటలోనే ఉంటారు. సంబంధం కుదిర్చినందుకు బేబీవాళ్ళ తండ్రిదగ్గర నాలుగు వందల యాభై రూపాయలు తీసుకుంది. చపలారాయ్. ఇదిగాక ఎవరో చీనావాడుట వాడికో నూటయాభై రూపాయలిప్పించిందట ఆ చీనావాడిచేత బేబీకి గబగబా రెండు

# "శాంతి నుండి క్రాంతికి"

అందమైన పావురాన్ని
ఆకాశంలోకి విసిరేసి
చేతులు దులుపుకుంటూ
శాంతి కోసం
బ్రతికే రోజులు పోయాయి
బ్రదర్!!
పచ్చగడ్డి కూడా
అదును చూసి
మేకులా గుచ్చుకుంటుంది.

—"జియో లక్ష్మణ్"

మూడు రకాలు చైనీస్ వంటలు నేర్పించింది. పోనీలే- ఏదో చపలారాయ్ ధర్మమా అని, బేబీ గట్టెక్కింది. లేకపోతే ఆ అందగత్తెకి పెళ్ళెలా అవుతుంది?"

"అబ్బే! నాకుయిదేం బాగాలేదు. వరదాచరణ్‌కి పెళ్ళి అనే ఉచ్చు వెయ్యడానికి చపలారాయ్ యెంత కుట్ర పన్నిందీ! నేను లేకపోడంచూసి చిత్తంవచ్చినట్టు నాటకం ఆడింది, సందేహంలేదు ఢిల్లీలో నా స్నేహితుడొకడు ఆ చైనీస్ వాక్యంవున్న పుస్తకం పంపించాడు కొంతకాలం కిందట. అసలు కొటేషన్‌కీ, టాంగ్‌రా రెస్టారంట్‌లో చైనావాడు చెప్పిన దానికీ సంబంధమేలేదు. కిస్సింగ్, కుకింగ్ అంటూ అతగాడు చెప్పిన కొటేషన్ కూడా దొరికింది నాకు. అది నిజానికి ఫ్రెంచి కొటేషన్. అసలు చైనీస్ కొటేషన్‌లో ఫ్రెంచి కొటేషన్ ఇరికించడం అంత ఘోరమైన పాపం మరోటిలేదు. నాకు ప్రాణస్నేహితుడు వరదాచరణ్. అతను ఇల్లా యావజ్జీవం దగాలో పడిపోయినా దంటే నాకేం బాగాలేదు, అతనికి వ్యవహారం అంతా విడమర్చి చెప్పడం మంచిదని నిశ్చయించుకున్నాను.

శనివారం మధ్యాహ్నం అనుకున్న ప్రకారం వరదాచరణ్ ఇంటిదగ్గర హాజరైనాను. ఆ యిల్లు దత్తా పుష్కరిణీ స్టేషన్‌కి అట్టే దూరం లేదు రెండు చిన్న చిన్న గదుల యిల్లు, ముందు చిన్న పిలికంత తోట. వరద తోటలో చిన్న పలుగుతో కలుపు తీస్తున్నాడు. నన్ను చూసి సంబరపడిపోయాడు తోటలోనే ఒక చిన్న స్టూల్ వేసి నన్ను కూచోబెట్టాడు.

"వరదా! మరి మంచి మంచి చైనీస్ డిషెస్ తింటున్నావల్లే ఉందే" అన్నాను.

"ఏకీ ఎక్కడా? ఆరోజు టాంగ్‌రా రెస్టారాంట్‌లో ఆ చైనా సాధువు పెట్టిన ప్రసాదం. మొట్టమొదటిరోజు బేబీ వండి పెట్టిన వంటకం అంతే. అది తల్చుకుంటే ఈ నాటికీ నాకు నోరూరుతుంది యిప్పుడు చైనీస్ వంటపేరు చెపితే బేబీ నన్ను మొహంమీద యూడించేస్తుంది."

నేనడిగాను: "వరదా నువ్వు సుఖంగా వున్నావా?"

బుర్ర గోక్కున్నాడు. తరవాత గొంతు బాగా తగ్గించినాతో రహస్యంగా చెప్పాడు "నీకు తెలుసుగా! అబద్ధం చెప్పబోతే నాకు డెక్కు పడుతుంది. నాలుక ముద్దయిపోతుంది." కొంచెంసేపు అటు చూసి యిటుచూసి అన్నాడు. "మొదటి వారం రోజులూ బహు సుఖంగా గడిచిపోయాయి"


"ఆ తరవాత?"

"చాలా స్ట్రిక్ట్‌వైఫ్. ఆ తరవాత అసలు అవతారం బైటపడింది. ఇప్పుడు నేను బొత్తిగా నిస్సహాయస్థితిలో పడిపోయాను. చెయ్యగలిగిందేమీ లేదింక!" దీర్ఘనిశ్వాసం విడిచాడు వరదాచరణ్. "మనసులోని దుఃఖం మరిచిపోవడం కోసమే ఇదిగో ఈతోట పని చేస్తూ కూచుంటాను. ఇదీ ఆవిడగారి ఆజ్ఞే"

"అంటే?"

అతను జవాబిచ్చేలోగానే భార్యారత్నం ఇంట్లోంచి వచ్చింది. నన్ను చూసి ముసి ముసి నవ్వులు నవ్వుతూ అడిగింది, "చపలాదీ మీ అక్కేగాదూ?" అని.

'పనిమట్లియ్యాముగడా అంటే వినవేం!



నేను నీళ్ళనమిలాను. ఇంతలోకీ ఆమే అందుకుంది :

"చీనా సాధువు కథంతా విన్నారా? చపలాదీతో చెప్పి ఆ సాధువుకి కబురుపెట్టి మళ్ళీ రప్పించాను మీ స్నేహితుడిమీద ఒకటిరెండు గ్రహాగన్ల క్రూర వీక్షణాలు పడ్డాయిట. శాంతికోసం తోటపని నియమంగా చెయ్యాలన్నారు. ఆ విధంగా దోషం తొలగిపోతుందిట."

బేబీ భర్తమీద కంయిమంది "చేతులు ముడుచుకుని కూచుంటారేమిటి? తోటపని చేస్తూచేస్తూనే కబుర్లు చెప్పవచ్చుగా?" ఆవిడ అదిలింపుకి తల వొంచేసుకున్నాడు వరద. మెల్లిగా కలుపు తియ్యడం మొదలెట్టాడు.

నాకు చాయ్ తెస్తానని లోపలి కెళ్ళింది బేబీ. విషణ్ణ వదనంతో గోప్యంగా అన్నాడు వరద : "చూశావా వ్యవహారం? చివరకి నాకు వాక్స్వాతంత్ర్యం కూడా లేకండాపోయింది. కంప్లీట్ డిక్టేటర్‌షిప్ చలాయించేస్తోంది."

దీర్ఘనిశ్వాసం విడిచి మళ్ళీ అన్నాడు: "ఈ అమ్మాయే పెళ్ళి మొదటి వారం రోజులూ ఎంత నెమ్మదిగా, సున్నితంగా నాజూకుగా ఉండేదో ఏమని చెప్పను! నాకు ఒక్కొక్కప్పుడు సందేహం కలుగుతుంది టాంగ్‌రా సాధువుకి అసలు ఏమీ తెలవదేమోనని."

అసలు చీనా కొటేషన్ రాసుకొచ్చిన కాయితం నా జేబులోనే వుండిపోయింది. అందులో రాసి వున్నది ఏమిటంటే, "కేవలం ఒక వారం సుఖం చాలనుకుంటే పెళ్ళి చేసుకో, ఒక మాసం సుఖం కావాలనుకుంటే పందిని వేటాడు. కాని యావజ్జీవితం సుఖంగా ఉండాలనుకుంటే, నీ యింటిముందు చిన్న తోట పెంచుకో."

ఆ కాగితం అతనికివ్వాలనుకున్నాను కానీ ఇవ్వలేకపోయాను బేబీ తయారుచేసిన చైనీస్ చావ్ చావ్ తీసుకుని, అక్కణ్నించి సెలవుతీసుకుని వెళ్ళిపోతూ అతనితో అన్నాను "భగవంతుడు ఏంచేసినా మన మేలుకోసమే సుమా. తోటపనిమీదే మనస్సు లగ్నం చేసుకో."

(సమాప్తం)

---

["ఆనంద బజార్" పత్రిక సౌజన్యంతో]
(1976 శారదీయ సంచికలో ప్రచురించిన కథ)

బెంగాలీ మూలం : శంకర్.

తెలుగు అనువాదం :

సూరంపూడి సీతారామ్.

---

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

# విజయదశమి నవలల పోటీ

తెలుగులో మంచి నవలలు రావాలనే ఆసక్తితో పాఠకుల సౌకర్యార్థం నవలల పోటీని నిర్వహిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. లబ్ధప్రతిష్ఠులతోపాటు కొత్తతరం కూడా ఉత్సాహంతో పాల్గొని మా ప్రయత్నాన్ని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాం.

## మొత్తం బహుమతులు విలువ రు. 10,000

మొదటి బహుమతి రూ. 5000/-

రెండవ బహుమతి రూ. 3000/-

మూడవ బహుమతి రూ. 2000/-

నిబంధనలు :

1. పోటీకి పంపే నవలలు ఫుల్ స్కేప్ సైజు కాగితాలలో 150, 200 పేజీల మధ్య, 200 పేజీలకు మించకుండా వుండాలి.
2. కాగితానికి ఒకపక్కనే సిరాతో స్పష్టంగా రాయాలి.
3. తెలుగువారి జీవితానికే ప్రాధాన్యం యివ్వాలి. ఎన్నికలో పాఠకుల అభిరుచిని కూడా దృష్టిలో వుంచుకోడం జరుగుతుంది.
4. అనువాదాలు, అనుకరణలు పంపకూడదు.
5. మొదటి బహుమతికి యోగ్యమైనవి లేవనుకున్నప్పుడు ఆ బహుమతిని రద్దుచేసే హక్కు మాకు వుంటుంది.
6. బహుమతి పొందినవిగాక మరికొన్ని నవలలను సాధారణ ప్రచురణకు స్వీకరించే అవకాశం వుంది.
7. కవరుపైన 'విజయదశమి నవలల పోటీ'కి అని స్పష్టంగా రాయాలి.
8. అంగీకరించనివాటిని తిప్పి పంపడానికి వీలుగా తగినంత పోస్టేజి అతికించిన చిరునామావున్న కవరు విధిగా రచనతోపాటు జతచేసి పంపాలి.
9. నవలల పోటీ ఫలితాలు 5–11–82 సంచిక ద్వారా ప్రకటిస్తాము. నవలల ప్రచురణ వివరణ కూడా అందులో ప్రకటిస్తాము. బహుమతుల విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకీ వీలుండదు.
10. నవలల ఎన్నిక విషయంలో తుది నిర్ణయం సంపాదకునిదే. మీ నవలను :

ఎడిటర్,

ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక,

పోస్టు బాక్సు నెం. 712,

విజయవాడ-520 010కి పంపాలి.

నవలలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ : 31-8-1982.

—ఎడిటర్